## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుండిగల్, జనవరి 10 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మెదక్ జిల్లాకు చెందిన మంగలి కృష్ణ(65) దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రాజరాజేశ్వరి కాలనీలో వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబసభ్యులతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. టిఎస్08జెఎస్2724 ద్విచక్రవాహనం రిపేరు కావడంతో గండిమైసమ్మ చౌరస్తాలోని మెకానిక్ షాపులో ఇచ్చాడు. మంగళవారం సాయంత్రం మెకానిక్ షెడ్ నుండి బైక్ తీసుకొని కృష్ణ ఇంటికి బయలుదేరాడు. మార్గం మధ్యలో ఉజ్వల రెస్టారెంట్ దాటగానే యూ టర్న్ వద్ద వెనుక నుండి దూసుకువచ్చిన టాటాఏస్(టిఎస్ 08 యుఎఫ్ 0527) బలంగా ఢీకొట్టడంతో కింద పడిపోయిన కృష్ణ టాటాఏస్ టైర్ల మధ్య ఇరుక్కుపోయాడు. తీవ్రగాయాలపాలైన క్షతగాత్రున్ని సూరారంలోని మల్లారెడ్డి వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## 13నుంచి 15 వరకు పరేడ్ మైదానంలో ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్



బేగంపేట జనవరి 10,ప్రభాతవార్త : తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13నుంచి 15వ తేదీ వరకు ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ 2024 ను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఇప్పటికే పరేడ్ మైదానంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.ఇప్పటికే పరేడ్ మైదానంలో షెడ్ల నిర్మాణంతో పాటు ఇతరత్రా పనులు చేపట్టారు.ప్రతి ఏటా తెలం గాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ 2024కు ఈ ఏడాది కూడా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ ఏడాది కూడా ఈ ఫెస్టివల్ కు భారీ స్పందన వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

ఖైరతాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: సాగరతీరానికి సమీపంలో ఉన్నటువంటి బస్తీల, కాలనీల ప్రజలు పెరుగుతున్న చలి తీవ్రతకు వణికిపోతున్నారు. ఇటీవల తగ్గుతున్న ఉష్ణోగ్రతలు, అల్పపీడనం వల్ల చలి పెరిగింది. సాయంత్రం, తెల్లవారు జామున విపరీతమైనటువంటి చలి ఉంటోందని చలికి నిండా ముసుగేసుకుని ముదురుకోవాల్సి వస్తోందని కొందరు వృద్ధులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మహాశివరాత్రి వరకు ఇలాగే ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. చలి పుణ్యమా అంటూ కొందరు ఆసుపత్రి పాలవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ చలి కాలంలో ఇంత చలి తీవ్రత అనేది ఐదారు దశాబ్దాల తర్వాత చూస్తున్నామని కొందరు చెబుతున్నారు.

## నగర మాజీ మేయర్‌కు అయోధ్య శ్రీరాముడి అక్షింతలు



భవ్య దివ్య అయోధ్య అంక్షింతలను తీసుకుంటున్న బండకార్తిక రెడ్డి దంపతులు

తార్నాక, జనవరి 10 ప్రభాతవార్త: నగర మాజీ మేయర్ బండకార్తిక చంద్రా రెడ్డికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఆర్ఎస్ఎస్,హిందువాహిణి కార్యకర్తలు బుధవారం ఆమె నివాసంలో అందజేశారు. భవ్య దివ్వ అయోధ్య శ్రీరామ జన్మ భూమి పరమ పవిత్రమైన అంక్షింతలను తాను అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కార్తిక రెడ్డి, బండ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ శ్రీనివాస్, కుమారి,ఆశ, శ్రీరాం, గోపాల్ చారి, సాయిబాబా(స్వామి), రాముపర్మ, మహేష్,రాజేష్ తధితరులు పాల్గొన్నారు.

## గాయకుడు త్రినాథరావుకు అంతర్జాతీయ గానకళారత్న అవార్డు ప్రదానం

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: అంతర్జాతీయ కళాసాహిత్య సాంస్కృతిక ఆధ్యాత్మిక సేవా సంస్థ మానవతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ గాయకుడు చింతలపూడి త్రినాథరావుకు 'అంతర్జాతీయ గానకళారత్న అవార్డు'కు అందించి గౌరవించే కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత ముషిణి రామకృష్ణారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ దేశ విదేశాల్లో త్రినాథరావు అందించిన సంగీత సేవలకు గుర్తింపుగా సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో కూడా తమ సంస్థ ఆధ్వర్యంతో త్రినాథరావుకు 'జీవిత సాఫల్య పురస్కారం' అందించి గౌరవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా త్రినాథరావు మాట్లాడుతూ అమెరికాలో కూడా రామకృష్ణారావు 'బాలుపుర్కారం'తో సత్కరించినట్లు గుర్తు చేశారు. తనశేష జీవితం సంగీత సేవకే పునరంకితమవుతామన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయండి : బండి రమేష్



బండి రమేష్‌ను కలిసిన సయ్యద్ యూసఫ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 10, ప్రభాతవార్త : ఎప్పుడు ప్రజా సంక్షేమాన్ని కోరే కాంగ్రెస్ పార్టీని కూకట్‌పల్లి నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇందిరాగాంధీ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా విజయం సాధించిన నూతన అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన యూసుఫ్‌ని అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరింత అభివృద్ధి చెందే విధంగా చూడాలని కాలనీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. స్థానికంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని తెలిపారు. ఇందిరాగాంధీపురంకు చెందిన మహ్మమ్మద్ గౌస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి బండి రమేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నవాబు, వాసిముద్దీన్, పప్పు, ఎమ్ము, ఇజాజ్, రవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బి స్టేడియంలో క్రీడా పోటిలు ప్రారంభం



బేగంబజార్,జనవరి 10ప్రభాతవార్త: ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా తెలంగాణ నాన్ గజిటెడ్ హైదరాబాద్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 9వ క్రికెట్ క్రీడా పోటీలను నిర్వహించారు. యట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్,ఫైనల్ మ్యాచ్‌లను ప్రొఫెసర్ కోదండరామ్,కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సాధారణ పనులకు అతీతంగా క్రీడలు,ఆటల్లో పాల్గొంటున్నారన్నారు.ఏ ప్రభుత్వానికైనా ఉద్యోగులే వెన్నముక అన్నారు.టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగులందరి సహకారంతో ప్రతియేటా క్రీడాపోటిలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,గజిటెడ్ అధికారుల సంఘం ప్రతినిధులు మారం జగదీష్, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,ఉమాదేవి, సీమా ముజీబ్,బాల్‌రాజ్,కె.శ్రీనివాస్,వైదిక్‌శాస్రిత, ఖలీద్‌అహ్మద్,గీతా,సుజాత,బి.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్,మోహన్,పిఆర్‌ఓ మహమ్మద్ వహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన వార్షికోత్సవ సంబురాలు

నాంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : అత్యధిక నాణ్యతా విద్యాప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన సాగిస్తున్న డామ్నిక్స్ పాఠశాల 45వ వార్షికోత్సవ వేడుకలు నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలితకళాతోరణంలో బుధవారం రాత్రి సంస్కృతి 2024 పేరున డామ్నిక్స్, మార్టిన్స్, డైసీ ఫ్లవర్ పిల్లల సందడి అంగరంగ వైభవంగా జరిగి అంబరాన్నంటాయి. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ దేశ విదేశీ సంస్కృతి, జీవన విధానాలను ప్రతిబింబింపజేసే అనేక రకాల నృత్యరీతులతో చిన్నారుల నృత్యప్రదర్శనలు విచ్చేసిన అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను అబ్బురపరుస్తూ ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిథులు విద్యార్థులకు కేవలం చదువే కాకుండా క్రీడా, సాంస్కృతిక కళాంశాలపై అవగాహన కల్పిస్తున్న డామ్నిక్స్ యాజమాన్య ఔచిత్యాన్ని కొనియాడారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ అంకితారెడ్డి పాఠశాల వార్షికోత్సవ సంబురాల విజయవంతానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సంబురాల్లో పాఠశాల కోఆర్డినేటర్ రాణా, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని వేడుకలను ఆస్వాదించి ఆనందించారు.

## నేత్రపర్వంగా 'శ్రీరాములవారి పవిత్ర పాదుకలు'



చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: ఆయోధ్యలోని భవ్యరామమందిరానికి చేరబోయే 'శ్రీరాముల వారి పవిత్ర పాదుకలు' బుధవారం గాంధీనగర్ డివిజన్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్ ఆవరణలో భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకుని భక్తిపారవశ్యంతో పారవశ్యంతో పాదుకలను దర్శించుకున్నారు. శ్రీరాములవారి పాదులను పెద్దఎత్తున దర్శించుకుని భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ఫ్లాట్స్ నివాసితులు మురళీ, నాగేందర్, సురేశ్, అనీల్, శ్రీనివాస్, రవి, నాగేందర్, లక్ష్మణ్, నిరంజన్ పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

విధానాన్ని అమలు చేసిందని, దీంతో ఎంతో మంది రైల్వే ఉద్యోగులకు నష్టం కలుగుతోందని తెలిపారు. రైల్వే ఉద్యోగులు, కార్మికులతో భారతీయ రైల్వే సంస్థ కొనసాగుతోందని, ఇలాంటి వారికోసం రైల్వే బోర్డ, కేంద్ర ప్రభుత్వం స్పందించి రైల్వే ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పింఛన్ అనేది కార్మికుల యొక్క హక్కు అని, దాన్ని కాలరానే అధికారం ఎవరికి లేదని అన్నారు. ఈ కార్యాక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆంద్రూస్, నాయకులు భరణీప్రసాద్, దుద్రారెడ్డి, రావూఫ్ పాల్గొన్నారు.

## నవ్యాంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను తీసుకురావాలి

రాచాల విజ్ఞప్తి



సమావేశంలో మాట్లాడుతున్న రాచాల యుగందర్‌గౌడ్

సైఫాబాద్, జనవరి 10 ప్రభాతవార్త: నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పని చేస్తున్న తెలంగాణ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగులను తిరిగి రాష్ట్రానికి తీసుకురావాలని బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ కోరారు. అక్కడి ప్రభుత్వం ఉద్యోగులను తెలంగాణ పంపెందుకు క్లియరెన్స్ ఇచ్చిందని, కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 636 మంది ఉద్యోగులను తెలంగాణ రాష్ట్రానికి తీసుకురాకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసు_న్నారని, ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి మానవతా దృక్పదంతో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అక్రమ బదిలీలపై విచారణ జరిపించాలని, సాధారణ బదిలీలు, ప్రమోషన్లు గత 5 సంత్సరాల నుంచి జరగలేదన్నారు. నాటి ఎక్సైజ్ శాఖ మంత్రి మం త్రిగా ఉన్న వి.శ్రీనివాస్‌గౌడ్ తనకు అనుకూలంగా ఉన్నవారికే పదోన్నతులు ఇచ్చి కొరుకున్న చోటకు బదిలీ చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లోని టానిక్ లిక్కర్ మార్ట్‌కు గత ప్రభుత్వం స్పెషల్ జివొ ఇచ్చి 5 ఏళ్ళవరకు టెండర్ అనుమతి ఇచ్చిందన్నారు. ఆ షాపుకు బినామిగా రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ఉన్నప్పటికి అనిత్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ అంశాలపై ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వీటిపైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని యుగేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## గౌలిదొడ్డి నుంచి శబరిమలకు వెళ్లిన అయ్యప్ప స్వాములు



నార్సింగి మున్సిపల్ గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీ నుంచి శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు

నార్సింగి, జనవరి 10 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీకి చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం శాస్రోక్తంగా ఇరుముడులు కట్టుకొని శబరిమలకు తరలి వెళ్లారు. కలియుగ దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప నామ స్మరణంతో వివేకానందనగర్ కాలనీ మారుమ్రోగింది. స్వామియే శరణం అయ్యప్ప... అంటూ మాల ధారులు, భక్తులు అయ్యప్ప స్వామి నామ స్మరణం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ ఛైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్‌లు పాల్గొని అయ్యప్ప గానామృతంను విని ఉప్పొంగిపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠినమైన నిబంధనలు పాటిస్తూ, కటిక నేలపై పవళిస్తూ, చన్నీటి స్నానాలు చేస్తూ అనుక్షణం అయ్యప్ప స్వామి నామ స్మరణం చేస్తూ మాలధారులు చేస్తున్న మండల దీక్ష చాలా పవిత్రమైందన్నారు. ఏటాటా అయ్యప్ప మాలధారణ చేసే భక్తుల సంఖ్య పెరుగుతుండడం, నేటి కంప్యూటర్ యుగంలో సైతం యువత, ఐటీ ఉద్యోగులు అయ్యప్ప మాల వేసుకొని భక్తి పారవశ్యంలో మునిగి తేలడం శుభపరిణామమన్నారు. ఆధ్మాత్మికతను పాటిస్తూ, మన భారతీయ సనాతన ధర్మంను అనుసరిస్తూ ఆధునిక విజ్ఞానంను పెంచుకోవడంపై యువత దృష్టి సారిస్తున్నారన్నారు. అయ్యప్ప నామ స్మరణం ఎంతో పవిత్రమైందని, కలి దోషాలను హరించడం లో హరిహర తనయుడు ముందున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ కాలనీ వాసులు మల్లేష్ యాదవ్, సంతోష్, కొండల్‌రెడ్డి, బసంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజి పైప్‌లైన్ పనులు ప్రారంభం



నూతన పైప్ లైన్‌కు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త: నూతన డ్రైనేజి పైప్ లైన్ పనులను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డితో కలసి ప్రారంభించారు. బుధవారం బాగ్ అంబర్‌పేట్ డివిజన్ లోని సీఈ కాలనీలో ఆరు లక్షల నిధులతో చేపట్టిన నూతన డ్రైనేజి పనులను వారు లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సీఈ కాలనీలో నెలకొన్న డ్రైనేజి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, వాటర్‌వర్క్స్ మేనేజర్ మాజీద్ మరియు బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: మైనంపల్లి ట్రస్ట్ చైర్మన్ బద్దంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థికసహాయం చేశారు. నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరై పంపిణీ చేశారు. కార్యక్రమంలో సినీనటుడు విశ్వ, మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ తనయుడు అరవింద్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు అభిషేక్, సురేశ్, జగదీశ్, నర్సింగావు, వినయ్, జె.శ్రీకాంత్, అనీల్‌గౌడ్, శివ పాల్గొన్నారు.

## నెంబర్‌ప్లేట్ లేని వాహనదారులపై కేసుల నమోదు

నెంబర్‌ప్లేట్ పెట్టించి విడుదల

చిక్కడపల్లి, జనవరి 10 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో నెంబర్‌ప్లేట్ లేని వాహనదారులపై స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య బుధవారం ఆధ్వర్యంలో కేసులు నమోదు చేశారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ అందించి నూతన నెంబర్ ప్లేట్ పెట్టించి విడుదల చేశారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో 10 వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసిన పోలీసులు కేసులు నమోదు చేసి ధృవపత్రాలను పరిశీలలించి సరైన నెంబర్ ప్లేట్ పెట్టించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐ సీతయ్య మాట్లాడుతూ నెంబర్‌ప్లేట్ లేని వాహనారులు సరైన నెంబర్‌ప్లేట్ వేసుకుని వాహనాలను నడపాలని, నెంబర్‌ప్లేట్ లేకుండా వాహనాలను నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించార

## అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బండిశ్రీనివాస్, నాగరాజు

హైదరాబాద్, జనవరి 10,ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (ఏటిఏఈఈ)2024 డైరీని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ నాగరాజు,కోశాధికారి సంతోష్‌రెడ్డిల ఆధ్వర్యంలోని ప్రతినిధులు పెద్దఎత్తున సెక్రటేరియట్‌కు తరలివచ్చి మంత్రి చేతులమీదుగా డైరీ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు అనిల్‌సాగర్, వంశీధర్‌గౌడ్, మనోహర్‌బాబు, మొహమ్మద్‌గౌస్, రాఘవేంద్ర, సిద్దార్థ, ఎల్ఎల్ శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల ను పరిరక్షించడంలో పోలీసులతో పాటు ప్రతి పౌరుడు భాగస్వా ములు కావాలి




సనత్‌నగర్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన పురేందరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతున్న నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం

యూసుఫ్‌గూడ, జనవరి 10, ప్రభాతవార్త : శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసులతో పాటు ప్రతి పౌరుడు భాగస్వాములు కావాలని సనత్‌నగర్ నూతన సిఐగా భాధ్యతలు చేపట్టిన పురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం రామారావునగర్ నుంచి సంక్షేమ సంఘం, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం ఆధ్వర్యంలో వెళ్ళి సిఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రామారావునగర్ అధ్యక్షులు బి.వెంకటయ్య యాదవ్, ఆవుల సంజీవ, పి.అభిషేకం, బి.సాంబశివ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సాధన అవార్డుల పంపిణీ



వేడుక సందర్భంగా అవార్డులను అందుకున్న వారితో సైంటిస్టులు

తార్నాక, జనవరి 10 ప్రభాతవార్త: అంతర్జాతీయ డైటెటిక్స్‌డేను పురస్కరించుకొని బుధవారం తార్నాకలోని ఎన్ఐఎన్‌లో రికగ్నైజింగ్ న్యూట్రిషన్స్ అండ్ డైటీషనియన్స్ సంస్థ ఆధ్వర్యంలో సాధన అవార్డ్సును రిడైటీషియన్స్‌కు అందజేశారు. పోషకాహారంపై పరిశోధనలు, విశిష్ట సేవలందించిన డైటీషియన్స్‌కు సాధన అవార్డ్స్ ఫౌండర్ డా.జానకి బదుగు ఆధ్వర్యంలో పలువురికి శాలువాలు కప్పి అవార్డులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకి బదుగు,యశోధ హాస్పిటల్ డైటీషియన్ డా.సుజాత స్టీఫెన్ మాట్లాడుతూ వివిధ కేటగిరిలో ఉన్న 36 మందిని బెస్ట్ డైటీషియన్స్, బెస్ట్ న్యూట్రిషన్‌లను గుర్తించి వారికి అవార్డులను, సర్టిఫికెట్లను అందజేసినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ర్యాంప్ వాక్‌తో పాటు డ్యాన్సులు, పాటలతో న్యూట్రీషియన్స్, డైటిషియన్స్ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత,నిజాం వారసుడు నవాబ్ రోనక్ యార్ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా సిరిముచ్చ కల్చరల్స్ నాటకోత్సవం



భజరప్ప రంగస్థల పురస్కారంతో స్నిగ్ధను సత్కరిస్తున్న బలరామమూర్తి, డిఎస్ఎన్.మూర్తి, హరిశ్చంద్ర, బుజ్జి, కోటేశ్వరరావు

నాంపల్లి, జనవరి 10 ప్రభాతవార్త : రచయిత అన్నవాడు అమాయకంగానే ఉండాలని, అలా పైకి ఎంత అమాయకత్వం కనిపించినా లోపల ఎవరెస్ట్ శిఖరమంత ప్రజ్ఞ ఉన్న రంగస్థల రచయిత గోపి సత్యప్రకాష్ (స్నిగ్ధ) అని, ఆయన వ్రాసిన నాటికలు చాలా సందేశాత్మకంగా ముచ్చటగా ఉంటాయని, నా అంతవాడు లేడనే భావనొస్తే ఆ నాటిక చెడిపోతుందని ప్రముఖ రచయిత, నటుడు కె.వి.బలరామమూర్తి అన్నారు. సిరిముచ్చ కల్చరల్స్ హైదరాబాద్ నిర్వహణలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో బుధవారం రాత్రి సిరిముచ్చ కల్చరల్స్ నాటకోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ముందుగా కెజెఆర్ కల్చరల్స్ అసోసియేషన్, సికిందరాబాద్ వారిచే ఉదయ్ భాగవతుల రచన దర్శకత్వంలో రూపొందిన సాహితీసూక్తం నాటిక, సభానంతరం ఎ.సోమశేఖర్ రచన, మంజునాథ దర్శకత్వంలో రూపొందిన హక్కు నాటికలు అద్భుతంగా ప్రదర్శింపబడ్డాయి.

## అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం కృషి

కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్



అభివృద్ధి పనుల శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 10 ప్రభాతవార్త : అత్తాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ అన్నారు.అత్తాపూర్ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆమె శ్రీ కారం చుట్టారు.హరినాథ్‌రెడ్డి కాలనీలో స్థానిక ప్రజలు కోసం 13 లక్షల రూపాయలతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ ప్రహరీ గోడ పనులకు ఆమె శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ డివిజన్ అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటు పడుతున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నరసింహ మూర్తి,బిజెపి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య,బిజెపి నాయకులు రాచూరి రాజశేఖర్,కాడెం సుధాకర్, బీటుకూరి సిద్దేశ్వర్,ఎల్.వెంకటేష్,వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజుతో పాటు బస్తీ వాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ లబ్ధి దారునికి సంక్షేమ పథకాలు

యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ కె.రవిరాజ్



సమావేశంలో పాల్గొన్న యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కె.రవిరాజ్,కాంగ్రెస్ నాయకులు

చార్మినార్,జనవరి 10 ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రవేశ పెట్టిందని యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కె.రవిరాజ్ అన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు మేరకు పాతబస్తీ గౌలిపురలో బుధవారం యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గం ఇంచార్జీ రవిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల లోను అభివృద్ధి సాధిస్తుందన్నారు. టిపిసిసి కార్యద ర్శులు అల్లం భాస్కర్, కె.శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రాజు యాదవ్, ఎం.శ్రీనివాస్, జిలావర్,కె.సుభాష్,గోవర్ధన్,డి.శ్రీనివాస్,కొండ నలిని గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు కె.లడ్డు,శశి యాదవ్,కాంగ్రెస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు అల్లం రాకేష్,మల్లిఖార్జున్,రాహుల్,ఖదీర్,నూర్ పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికలపై మండల, మున్సిపల్ అధ్యక్షకార్యదర్శులతో సమీక్షిస్తున్న మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## కాంగ్రెస్ కాలయాపన చేయడానికి ప్రయత్నిస్తుంది

### మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు దరఖాస్తులు, ఇంటింటి సర్వేలు అంటూ కాలయాపన చేయాలని ప్రయత్నిస్తుందని జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండల, మున్సిపల్ అధ్యకార్యదర్శులతో బుదవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండ కాలయాపన చేయాలని ప్రయత్నిస్తుందని, హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల భ్రమలు తొలగాపోతున్నాయని..ఆబద్ధాపు హామీలపై కాలం గడపడం కాంగ్రెస్‌తో సాధ్యం కాదని విమర్శంచారు. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులంత సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకులు తాళ్ళ మహేష్ గౌడ్, మండల, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కొప్పు జంగయ్య, కిషన్ గౌడ్, రమేష్ గౌడ్, బుగ్గ రాములు, చీరాల రమేష్, నాయకులు జెర్కొని రాజు, నిట్టు జగదీష్, బాలకృష్ణ గౌడ్ తదితరులన్నారు.

## బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### జెడ్పిటిసి మర్రి నిత్యానిరంజన్ రెడ్డి



ప్రభుత్వం పాఠశాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీమెటెరియల్ పింపిణీ చేస్తున్న జెడ్పిటిసి మర్రి నిత్యానిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని జెడ్పిటిసి మర్రి నిత్యానిరంజన్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని లోయపల్లి, చెన్నారెడ్డి గూడ, బోడకొండ, రంగాపూర్ గ్రామల్లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీమెటెరియల్ పింపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..విద్యార్థులు ఇష్టంతో చదివి పదవ తరగతిలో పదికి పది జిపిఎ సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు తాను అండగా నిలుస్థానని చెప్పారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యయులు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీల నాయకులు తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆకస్మిక సందర్శన



ఇబ్రహీంపట్నం నూతనంగా నిర్మాణమవుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలిస్తున్న జెడి ప్రొఫెసర్ జి.యాదగిరి

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యా జాయింట్ డైరక్టర్ ప్రొఫెసర్ జి. యాదగిరి బుధవారం ఆకస్మికంగా సందర్శంచారు. కాళాశాలోని సమస్యలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ నిచ్చారు. అనంతరం కళాశాల ప్రెన్సిపల్ డాక్టర్ కె.ప్రభు అధ్యాపక బృదంతో కలిసి నూతనంగా నిర్మానమవుతున్న డిగ్రీ కళాశాల భవనాన్ని సందర్శంచారు. త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. కళాశాల ప్రెన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## 12న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ

### హాజరుకానున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి

**చేవెళ్ల, జనవరి 10 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12న చేవెళ్ల గ్రామంలో 10 గంటలకు స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి అన్నారు. ఈ విగ్రహావి ష్కరణ మహోత్సవానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. నేటి యువతి, యువకులు స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. భారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, భారత దేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామ కృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావం తులను సమాజసేవకు అంకితం చేశారన్నారు. యువతకు స్ఫూర్తిగా, మార్గ నిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహం ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. కావున ఎంపిపి,జడ్పిటిసి,పీఏసీఎస్ చైర్మన్‌లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పాత్రికేయ సోదరులు, గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను ఏర్పాటు చేయాలి

### టిపియూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్

**చేవెళ్ల, జనవరి 10 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని టిపియూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు పాఠశాలల్లో టిపియూఎస్ నూతన క్యాలెండర్‌ను జిల్లా గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్ ఉపాధ్యాయులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలన్నారు.సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దూత కృష్ణ, చేవెళ్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి,వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి,మోహన్,రమణారెడ్డి,బస్వరాజ్,ప్రధానోపాధ్యాయులు లోవ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం మారింది

## అధికారుల్లోనూ మార్పులు రావాలి

## మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి

## సమస్యలను పరిష్కరించటానికి కృషి



శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి,పాల్గొన్న ఎంపిపి, జడ్పీటిసి,వైస్‌ఎంపిపి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, ఎంపిడిఓ, అధికారులు దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 10, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వం మారింది..ఇక అధికారుల్లోనూ మార్పులు రావాలని, ఇదీ ప్రజా పాలన అని, సమస్యలను శాశ్వతంగ పరిష్కరించటానికి కృషి చేస్తానని, మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలకు సంబంధిత అధికారులు ఖచ్చితంగ హాజరు కావాలని మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి ఆదేశించారు. బుధవారం శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి విచ్చేశారు. అయితే దీనికి ముందుగ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు కొందరు మండల అధికారులు సక్రమంగ రావటం లేదని మూడు నెలలకు ఓసారి జరిగే సమావేశాలకు కూడ రాకుంటే సర్వసభ్య సమావేశాలు నిర్వహించటం ఎందుకు అంటూ పలువురు ఎంపిటిసి సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిటిసిలు మెజార్టీ సభ్యులు హాజరైనప్పటికీ అధికారులు సమావేశానికి వచ్చె వరకు రిజిష్టర్‌లో సంతకాలు చేసేది లేదంటూ మొండికేయటంతో సర్వసభ్య సమావేశం ఓ గంట ఆలస్యంగ ప్రారంభమైంది. అయితే ఉదయం 11.30గంటలకు ప్రారంభం కావాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కొందరు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చేరుకోవటంతో ఎట్టకేలకు గంట ఆలస్యంగ సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. అయితే శామీర్‌పేట మండలంలో సుమారు 10,458దరఖాస్తులు అందినట్లు వాటి డేటా ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుందని ఎంపిడిఓ జి. వాణి పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు అందరు కూడ అక్కడే ఉన్నారని అనటంతో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కల్పించుకుని సర్వసభ్య సమావేశం కూడ ముఖ్యతమేనని అనటంతో వెంటనే వారికి ఫోన్ చేసి సర్వసభ్య సమావేశంకు విచ్చేయాలని సమాచారం ఇవ్వటంతో పదిహేను నిమిషాల్లోనే చేరుకున్నారు. ఇక సమావేశం ప్రారంభం కాగానే విచ్చేసిన జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధికారుల గైర్హాజరు సమస్యను పలువురు ఎంపిటిసి ఆయన దృష్టికి తీసుకరాగ ఆయన స్పందిస్తూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలకు సంబంధిత అధికారులు ఖచ్చితంగ హాజరు కావాలని, గౌర్హాజరు అయిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఐదేళ్లు కావస్తున్నా అధికారులకు ఎన్ని సమస్యలు చెప్పినా స్పందన ఉండటం లేదని పలువురు ఎంపిటిసి సభ్యులు ఎస్.ఇందిర, కె.అశోక్, సాయిబాబు, కోఆప్షన్‌సభ్యులు ముజీబ్‌లు అన్నారు. అక్రమ లేఅవుట్ల, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని బొమ్మరాసిపేట్ ఎంపిటిసి ఇందిర అనటంతో ఎంపిఓ మంగతాయారును ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని దీనిపై వెంటనే విచారణ జరిపి సమాధానం ఇవ్వాలని జడ్పీచైర్మన్ ఆదేశించారు. బొమ్మరాసిపేట్ గ్రామపంచాయతీ రికార్డులు సీజ్ చేసి డిఎల్‌పిఓ తీసుకవెళ్లారని ఇంత వరకు ఎలాంటి చర్యలు లేవని, రికార్డులు కూడ ఇవ్వలేదన్నారు. శామీర్‌పేట గ్రామంలో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని మెజార్టీ ఎంపిటిసిలు కోరుకుంటున్నట్లు తీర్మాణం చేయాలని శామీర్‌పేట ఎంపిటిసి డి.సాయిబాబు, కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్‌లు కోరటం జరిగింది. పెద్దమ్మ కాలనీలో, శామీర్‌పేట గ్రామంలో విద్యుత్ సమస్య, నీటి సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని ఎంపిపి ఎల్లుబాయిబాబు,ఎంపిటిసి సాయిబాబు అధికారుల దృష్టికి తెచ్చారు. మజీద్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలు, గ్రామకంఠంలో కబ్జాలు నిర్మాణాలు జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవటం లేదని ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి జడ్పీచైర్మన్ దృష్టికి తీసుకవచ్చారు. దీనికి కార్యదర్శిని ఏమి చేస్తున్నావని వెంటనే సంబంధిత అధికారులకు రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. శామీర్‌పేట బూర్గు చెరువు శివారులో వెంఛర్ ఏర్పాటులో నాలాను వదలకుండ చేపడుతున్నారని చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సాయిబాబు పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారులను నాలా విషయంలో చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. తుర్కపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సమస్యలు ఉన్నట్లు పరిష్కరించాలని వైస్‌ఎంపిపి సుజాత పేర్కొనగ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు సూచించారు. తుర్కపల్లి స్కూల్‌లో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నట్లు వెంటనే పూర్తి చేయాలని ఆమె కోరటంతో కాంట్రాక్టర్‌తో మాట్లాడాలని ఎంఇఓకు చైర్మన్ సూచించారు. తుర్కపల్లి నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లె ఆర్టీసి బస్సులు మజీద్‌పూర్‌లోపలి నుంచి వచ్చెలా తగు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి ఆర్టీసి అధికారులను కోరారు. జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వచ్చిందని, సమస్యలు శాశ్వతంగ పరిష్కరించుకుందామని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించటానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, ఎంపిడిఓ జి.వాణి, విద్యుత్ ఎడి రమణారెడ్డి, పలువురు ఎంపిటిసిలు, ముగ్గురు సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనలో మాట్లాడుతున్న డిఈఓ సుశీందర్ రావు

## సృజానాత్మక మేధాశక్తికి ప్రతిరూపమే

# వైజ్ఞానిక ప్రదర్శనలు

### రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశీందర్ రావు

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:** సృజానాత్మక మేధాశక్తికి ప్రతిరూపమే ఈ వైజ్ఞానిక ప్రదర్శనలని జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంని గురుకుల విద్యాపీఠ్ పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 51వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలు ముగాసాయి. ఇందులో జిల్లాలోని 56 పాఠశాలల విద్యార్థులు రూపొందించిన 280 ప్రాజక్టులు, మూడు ఉపాధ్యాయ ప్రాజక్టులు, 79 ట్రైబల్ వెలిఫేర్, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి ప్రాజక్టులు మొత్తం 321 ప్రాజెక్టులు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు మోమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమం రాష్ట్ర విద్యాశిక్షణ, పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిఈఓ సుశీందర్ రావు మాట్లాడుతూ.. ఆలొచన బిన్నంగా ఉంటే ఆవిష్కరణలు బ్భినంగానే ఉంటాయని, ప్రదర్శనలు విద్యార్థుల్లో పోటీతత్వం పెంచుతుందని నరంతర శ్రద్ధతో శ్రమిస్తే గొప్ప ఫలితాలు సాధించవచ్చని అన్నారు. శాస్త్రవేత్తలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జ్యూరి సభ్యులు ప్లానెటరి సొసైటీ డైరక్టర్ ప్రో.నేథనియల్ మాట్లాడుతూ..నేడు మనమందరం అనుభవిస్తున్న విజ్ఞాన ప్రలాలు ఎందరో శాస్త్రవెత్తల ప్రతిఫలమని, వారి జీవితం ఆదర్శంగా తీసుకొని నేటి బాలులుకూడా కొత్త ఆవిష్కరణలవైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా సైన్స్ అధికారి వై. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..ఈ వైజ్ఞానిక ప్రదర్శన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గురుకుల విద్యాపిఠ్ పాఠశాల ప్రెన్సిపల్ డి.శ్రీనివాస్, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ రాజిరెడ్డి, డిసిఇబి సెక్రెటరి రామచంద్రారెడ్డి, ఎంఈఓలు వెంకట్ రెడ్డి, కృష్ణ, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల ప్రెన్సిపల్ సురేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మిన భూమికి మళ్ళీ పాసుపుస్తకాలు

- ధరణి పోర్టల్‌తో 650మంది పాట్ల యజమానులకు ఇబ్బందులు
- మా ప్లాట్లను మాకు ఇప్పించండి అంటూ ప్రభుత్వానికి వేడుకులు
- పలుసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు



రిజిస్ట్రేషన్ పత్రాలను చూపిస్తున్న ప్లాట్ల కొనుగులుదారులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:** ధరణీ పోర్టల్‌తో ఇబ్రహీంపట్నం మండల నెర్రపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గతంలో అమ్మిన భూమికి మళ్ళి పాసుపుస్తకాలు వచ్చాయని శ్రీదివ్యసాయి వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన యాజమానులు గగ్గోలు పెడుతున్నారు. ఈ సందర్భంగా వెంచర్ చేసిన యజమాని వెంకటేశ్వర రావుతో కలిసి ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు బుదవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..20 సంవత్సరాల క్రితం కోటేశ్వర రావు భూ యజమాని బి.వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యుల నుండి 45 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి ప్లాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కాగా 45 ఎకరాల్లో సుమారు 650 ప్లాట్లు చేసి విక్రయించినట్లు ఈ ప్లాట్లను ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు వాయిదాల పద్దతిలో తీసుకొని రిజిస్టేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. 2012లో వెంచర్ చేసిన యజమాని కోటేశ్వర రావు మృతి చెందాడు. ధరణి పోర్టల్ వచ్చిన తరువాత నెర్రపల్లి గ్రామానికి చెందిన విఆర్వోతో భూమి అమ్మిన బి.వెంకట్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కుమ్మకై పాసుపుస్తకాలు ఇప్పించినట్లు దీనికి సహకరించిన విఆర్వోను అప్పట్లో సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. దీంతో భూమిని అమ్మిన వారు ఈ భూమి తమదేనని మళ్ళి కబ్జా చేస్తున్నారని, ప్లాట్లను కొనుగోలు చేసిన వారిని భయపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై అనేక సార్లు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకొవడంలేదని ఆరోపించారు. తమను ప్లాట్లలోకి రానివ్వకుండచేసి తమ ప్లాట్లల్లో జామతోట, గోస్టు హౌజ్ నిర్మించినట్లు చెప్పారు. తమ సమస్యను ప్రభుత్వం పట్టించుకొని పరిశ్కరించాలని వేడుకుంటున్నారు.

## శామీర్‌పేట మినీస్టేడియంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

### షెడ్యూల్డ్‌కులాల వసతి గృహ విద్యార్థులకు పోటీలు



శామీర్‌పేట మినీస్టేడియంలో విద్యార్థుల క్రీడాపోటీలను ప్రారంభించిన శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జిల్లా అధికారులు వినోద్‌కుమార్, బలరామరావు, తదితరులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జనవరి 10,ప్రభాతవార్త**

శామీర్‌పేట మినీస్టేడియంలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు బుధవారం ఘనంగ నిర్వహించారు. జిల్లా స్థాయిలో షెడ్యూల్డ్ కులాల వసతి గృహాల విద్యార్థులకు శామీర్‌పేట మినీస్టేడియంలో క్రీడాపోటీలు నిర్వహించటం జరిగింది.ఎస్సీ బాలుర,ఎస్సీ బాలికల వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కబడ్డీలో మొదటి స్థానంను ఘట్‌కేసర్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు సాధించారు. రెండవ స్థానాన్ని యాప్రాల్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు సాధించారు. వాలీబాల్‌లో మొదటి స్థానంలో మేడ్చల్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు నిలిచారు. రెండవ స్థానంలో యాప్రాల్ ఎస్సీ బాలర వసతి గృహం విద్యార్థులు దక్కించుకున్నారు. ఖోఖోలో మొదటి స్థానంను యాప్రాల్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు సాధించారు. రెండవ స్థానంలో మేడ్చల్ ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు సాధించారు. ఇక బాలికల విభాగంలో కబడ్డీలో మొదటి స్థానం దుండిగల్ ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు, రెండవ స్థానంలో మేడ్చల్ ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు నిలిచారు. వాలీబాల్‌లో మొదటి స్థానంలో దుండిగల్ ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు రాణించారు. రెండవ స్థానంలో మేడ్చల్ ఎస్సీబాలికల వసతి గృహం విద్యార్థులు నిలిచారు. ఖోఖోలో మొదటి స్థానంలో దుండిగల్ ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు రాణించారు. రెండవ స్థానంలో మేడ్చల్ ఎస్సీ బాలికల వసతి గృహం విద్యార్థులు నిలిచారు. అదే విధంగ లాంగ్‌జంప్, షాట్‌పుట్, రన్నింగ్‌లలో ఆయా పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, శామీర్‌పేట సర్పంచు వి.బాలమణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామరావు, సహాయ ఎస్సీఅభివృద్ధి అధికారి శ్రీకర్‌రెడ్డి, పిడి మురళీకృష్ణ, పిఇటిలు జి.సత్తిరెడ్డి,ఎన్. వెంకటనారాయణ, గోపాలచారి, ఆర్.రాధిక, జి.శ్వేత, ఆయా వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్



ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి, పార్లమెంటు ఎన్నికల సమీక్షలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్న భీమ్ భరత్

**మొయినాబాద్, జనవరి 10 ప్రభాతవార్త:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి భీమ్ భరత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో జరిగిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధి, పార్లమెంటు ఎన్ని కల సమీక్షలో భీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భీమ్‌భరత్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రం గారెడ్డి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు, రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుంధుభి మోగించేందుకు గాను పార్టీ నేతలు, కార్యకర్తలు అంతా సిద్ధం కావాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని భీమ్ భరత్ కోరారు.

## చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

**షాబాద్, జనవరి 10, ప్రభాతవార్త :** చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ పామెన భీం భరత్ అన్నారు. బుధవారం నగరంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్‌కుమార్‌లను కలిసి చేవె ళ్ల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృ ద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డుపై విరిగిపడ్డ భారీ వృక్షం



విరిగిపడ్డ భారీ వృక్షం దృశ్యం

**చేవెళ్ల,జనవరి 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేసారం, మాల్కాపూర్ రహదారి మార్గమధ్యలో ప్రధాన రహదారిపై రోడ్డు ప్రక్కన ఉన్న భారీ వృక్షం విరిగిపడింది.దీంతో సుమారు గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.కాగా ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు,విద్యుత్‌శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం జేసీబీ సహయంతో వృక్షాన్ని రోడ్డుపై నుండి తొలగించారు.చెట్టు విరిగిపడ్డ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

## వైభవంగా అయ్యప్ప పడి పూజ



అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ, ఇడుముడి పూజలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అయ్యప్ప సామి భక్తులతో, స్వామియే శరణమయ్యప్ప అంటూ ఆ ప్రాంతమంత మారుమ్రోగింది. నిర్వాహకులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి మహినాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అయ్యప్ప స్వామి భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



చీర్యాల ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో కూల్చివేయిస్తున్న తహాశీల్దార్ అశోక్‌కుమార్

**కీసర,జనవరి10,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిలో ఎంతటి వారైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మండల తహాశీల్దార్ అశోక్‌కుమార్ హెచ్చరించారు.బుధవారం మండలంలోని చీర్యాల గ్రామంలోని సర్వే నంబరు 58,59లలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 బెస్‌మెంట్లను,4 ఇండ్లను కూల్చివేయడం జరిగిందన్నారు.సర్వే నంబరు 574లో నిర్మిస్తున్న ఇండ్లను కూడా త్వరలోనే కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 10,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుదవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో రాజస్తాన్ రాయల్స్ టీమ్, ఆర్‌సిబి టీమ్‌లు ఫైనల్‌లో తలపడగా రాజస్తాన్ రాయల్స్ టీమ్ వీన్నర్‌గా, ఆర్‌సిబి టీమ్ రన్నర్‌గా నిలిచారు. వీరన్నర్ టీమ్‌కు గ్రామ సర్పంచ్‌లు గోపాల్ రూ.25వేలు బహుమతిగా అందజేశారు. అలాగె రన్నర్ టీమ్‌కు ఉప సర్పంచ్ దీమ రాజేష్ రూ. 15వేలు బహుమతితో పాటు విజేతలకు ట్రోపిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, ఎదిర సర్పంచ్ బాల్‌రాజు, పాపయ్య, మల్లేష్, నర్సింహులు, మొగిలిరెడ్డి, శేఖర్, కిషన్‌నాయక్, నగేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.